జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 173 | బుధవారం | 19 నవంబర్– 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## దేశ రాజకీయాలకు

# బీహార్ ఎన్నికలు దిక్సూచి ?



(సందేశం టైమ్స్): బీహార్ అసెంబ్లీ ఎన్నిక లను విశ్లేషిస్తే కొన్ని వాస్తవాలు గమనంలోకి తీసుకోక తప్పదు. సానుకూల విషయం ఏమిటంటే ఓటర్లు సుస్థిరంగా ఉండే ప్రభుత్వా నికే పట్టం కట్టారు. కేంద్రంలో కానీ, రాష్ట్రాలలో కానీ ఏకపక్ష పాలన అంటే ఒకే పార్టీ అధికారంలోకి రావటం ఇప్పట్లో జరిగేపని కాదని తేలిపోయింది. కూటములు ప్రభు త్వాలు, రాష్ట్రాలలో కేంద్రంలో రాజ్యం ఏలక తప్పదని ఈ దేశ ఓటర్లు తీర్పు ఇచ్చారు. మినహాయింపులు ఇక్కడో, అక్కడో (తెలంగాణ అనుకున్నా సిపిఐ, ఎఐయంయం–ఓవైసీ పార్టీలు కాంగ్రెస్కు బై ఎల క్షన్లో మద్దతు పలికాయి ఉ న్నాయి కానీ కొట్టొచ్చేట్లు గమ నించదగ్గ పరిణామాలు కానేకావు. మోడీ అప్రతిహతంగా ప్రధానమంత్రిగానే కాకుండా రాజకీయ నాయకుడిగా తన ప్రభావాన్ని అత్యంత ప్రతిభావంతంగా (దక్షిణాది రాష్ట్రాలలో కాదు) ఎన్నికలలో చూపిస్తున్నారు. అది సుస్థిర పాలనకు ఒక సానుకూల అంశంగా లెక్కలోకి తీసుకోవచ్చు. ఓటర్లు ప్రలోభాలకు లొంగినట్లు బయటకు కనపడ్డా, ఓటింగ్ విషయంలో మాత్రం తామునచ్చిన, మెచ్చిన పార్టీకో కూట మికో, గంపగుత్తగా సహాయసహకారాలు అందిస్తున్నారు. ఇది ఒక సానుకూల పరిణామంగా ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టాన్ని నిలబెట్టేదిగా చెప్పుకోవచ్చు.అయితే ఏకాభిప్రా యం దేశంలో పార్టీల మధ్య అనేక సమస్యల్లో కుదరక పోవచ్చు కానీ, ఇతర దేశాలతో మన దేశం కారణాంతరాల వల్ల సఖ్యత సాధించటంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్పుడు ప్రతిపక్షాలు తమ వంతు సహాయ సహకారాలు అందించటం తప్పనిసరి.

## విజయవాడలో ఒకే భవనంలో

# 27 మంది మావోయిస్టుల అరెస్ట్



2 లో

(సందేశం టైమ్స్): విజయవాడ పరిసర ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు కలకలం రేపాయి. అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా కేంద్ర బలగాలు, ఆక్టోపస్, గ్రేహౌండ్స్ కలిసి నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. కానూరు కొత్త ఆటోనగర్‌లోని ఒక భవనాన్ని తాత్కాలిక స్థావరంగా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న ఈ బృందాన్ని మంగళవారం ఉదయం అరెస్ట్ చేశారు.నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ గుంపు సుమారు పది రోజుల క్రితమే కూలీ పనుల పేరిట విజయవాడకు చేరుకుంది. ఆటోనగర్‌లో అద్దెకు తీసుకున్న భవనంలో వీరి అనుమా నాస్పద కదలికలు గమనించిన పోలీసులు గుప్త సమాచారం సేకరించి, తెల్లవారుజామున ప్రాం తాన్ని ముట్టడి చేసి మెరుపుదాడి చేశారు. అరెస్టయిన వారిలో 12 మంది మహిళలు, నలుగురు కీలక నాయకులు, అలాగే 11 మంది మిలీషియా సభ్యులు ఉన్నారని అధికారులు వెల్లడించారు. విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు ప్రాంతాల్లో ఆయుధాలు, పేలుడు పదార్థాలతో డంప్‌లు ఏర్పాటు

## సొంత ఇల్లు నిర్మాణం కోసం ఇలా చేయండి:

## రఘురామకృష్ణరాజు



**సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేవారికి శుభవార్త**

**పీఎం ఆవాస్ యోజన కింద రూ. 2.5 లక్షల ఆర్థిక సాయం**

**గ్రామ, వార్డు సచివాలయాల్లో వివరాల నమోదుకు అవకాశం**

**నవంబర్ 30వ తేదీని తుది గడువుగా నిర్దేశం**

**సీఎం చంద్రబాబు సంకల్పాన్ని నెరవేరుస్తున్నామన్న రఘురామ**

(సందేశం టైమ్స్): సొంత స్థలం లేదా ప్రభుత్వం కేటాయించిన పట్టా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.

2 లో

## నితీశ్ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు, లోకేశ్...

# ఈ నెల 20న పాట్నాకు పయనం

**బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం**

**ఎల్లుండి సీఎంగా నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం**

**ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ఆహ్వానం**



(సందేశం టైమ్స్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇరువురు నేతలు ఈ నెల 20వ తేదీన పాట్నాకు వెళ్లనున్నారు. ఇటీవల జరిగిన

2 లో

## వైసీపీ నేత కారుమూరి వెంకటరెడ్డి అరెస్ట్.. అంబటి రాంబాబు ఫైర్

**హైదరాబాద్‌లోని నివాసంలో వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు**

**నోటీసులు ఇవ్వలేదంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**

**ఇది అక్రమ అరెస్ట్ అంటూ మండిపడ్డ అంబటి రాంబాబు**



(సందేశం టైమ్స్): వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట రెడ్డిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన తాడిపత్రి పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు. మరోవైపు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు.



## ఏపీలో ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా...

# యూనివర్సల్ హెల్త్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

**ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ వైద్య సేవల కవరేజీ రూ.25 లక్షలకు పెంపుపేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు**

2 లో

## భారీ ఎన్‌కౌంటర్..

# వెలుగులోకి కీలక విషయాలు



(సందేశం టైమ్స్): మారేడుమిల్లి అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేష్ చంద్రా లడ్డా వివరాలు వెల్లడించారు. ఈరోజు తెల్లవారుజామున 5 నుంచి 6 గంటల మధ్య భద్రతా బలగాలు మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరిపాయని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఆయన వెల్లడించారు.

మిగతా 2లో...

## ఇటు ఏలూరు...

## అటు కాకినాడలో మావోల అరెస్ట్

(సందేశం టైమ్స్): ఏపీలో మావోయిస్టుల కలకలం రేగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దొరికిన డైరీ ఆధారంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసుల సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.



మిగతా 2లో...

# యూనియన్ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**ఘనంగా యాతాకుల మధుబాబు జన్మదిన వేడుకలు**

**యూనియన్ నాయకుడు మధు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



అనంతగిరి నవంబర్18 (సందేశం టైమ్స్) వైద్య ఆరోగ్యశాఖ సూర్యాపేట జిల్లా యూనియన్ అధ్యక్షులు యాతాకుల మధుబాబు జన్మదిన వేడుకలు గౌరవ కోదాడ శాసనసభ్యులు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మవతి రెడ్డి గారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ యాతాకుల మధుబాబు అంచలంచలుగా ఎదుగుతూ సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యూనియన్ నాయకత్వ బాధ్యతలతో అనేకమంది సహజర ఉద్యోగుల, ఆశా కార్యకర్తల సమస్యల సాధన విషయంలో చేస్తున్న పోరాటం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సూర్యపేట డి ఎం హెచ్ ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణు గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి ,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు మరియు మండల ప్రజాప్రతితులు ,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డీసీసీబీ లో ఈ నెల 30 వరకు స్వర్ణనిది డిపాజిట్ల సేకరణ మహొత్సవం



సందేశం టైమ్స్:–పుల్కల్ మండలం ప్రతినిధి నవంబర్ 18సంగారెడ్డి జిల్లా ఫిక్సిడ్ డిపాజిట్ల పై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ లో అత్యధిక వడ్డీ రేట్లు చెల్లిస్తున్నామని మెదక్ డీసీసీబీ సంగమేశ్వర్ తెలిపారు. జిల్లా కేంద్రం లోని డీసీసీబీ పుల్కల్ బ్రాంచ్ లో కస్టమర్లు,సిబ్బంది తో కలిసి పోచారం గ్రామం లో స్వర్ణనిది డిపాజిట్ సంబంధించిన పత్రిక ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు లో యూపీఐ,Google pay,phone pay mobile banking,ATM సౌకర్యాలు తో పాటు లాకర్ సౌకర్యాలు కలవని, ఈ సౌకర్యాలను పుల్కల్ మండల పరిధి లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ నెల 30 వరకు స్వర్ణనిది డిపాజిట్ల సేకరణ మహొత్సవం నిర్వహిస్తున్నామని సీనియర్ సిటిజన్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ బ్యాంకు లో వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు వ్యాపార రుణాలు కూడా అందిస్తున్నామని ప్రజలందరూ బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్,బ్యాంకు సిబ్బంది (కవిత,ముక్విమ్, మురళి, ప్రశాంత్, అనీల్)పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఎస్సై..

## టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు

**మెదక్ జిల్లా టెక్మాల్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల రైడ్**



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18నవంబర్: ఎస్సై రాజేష్ రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు ఏసీబీ అధికారుల నుండి తప్పించుకొని పారిపోయిన ఎస్సై రాజేష్ చేజ్ చేసి టేక్మాల్ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద ఎస్సై రాజేష్ ను పట్టుకున్న ఏసీబీ అధికారులు ఎస్సై రాజేష్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్న ఏసీబీ అధికారులు ఎస్సై రాజేష్ ఏసీబీకి చిక్కడంతో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు..

# పల్లె పల్లెన ముదిరాజ్ జెండా ఎగరాలి



సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గం ఇంచార్జి: పుల్కల్ మండల కేంద్ర పరిధిలో పుల్కల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మహేష్ బాబు ఆధ్వర్యంలో పుల్కల్ మండల ముదిరాజులు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాసంపల్లి నారాయణ హాజరయ్యారు, అనంతరం వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21 – 2014 నాడు . ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొని వచ్చిన సంఘ తెలంగాణ ముదిరాజ్ మహాసభ, ప్రతి ముదిరాజ్ గుండెను తాకింది అనటంలో ఎటువంటి సందేహం లేదు గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి పన్నైనా సాధించవలసింది ఎంతో ఉంది అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండను బలంగా ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వారు అన్నారు. ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా ఈనెల ఈనెల 21 వ తారీఖున రోజున ముదిరాజులు ఏకమై ర్యాలీలు తీస్తూ ముదిరాజ్ సంఘం దగ్గర జెండాను ఎగురవేయవలసిందిగా కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాసంపల్లి నారాయణ, పుల్కల్ మండల అధ్యక్షులు మహేష్ బాబు, బోయిని శ్రీనివాస్, లోకేష్ మిన్పూర్ దుర్గయ్య, సింగూర్ రాము ముదిరాజ్, బస్వాపూర్ రాజు, ప్రశాంత్, సాయికుమార్, ఎట్టి కృష్ణ, మన్నె రాములు, కనిగిరి మల్లేశం, దత్తు చంద్రయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన గ్రామం ప్రభుత్వ ధ్యేయం





అనంతగిరి నవంబర్18 సందేశం టైమ్స్:గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు ప్రభుత్వం చెప్పట్టింది. ఈ నేపథ్యంలో అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామంలో నూతన దవాఖాన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామాన్ని ఏర్పాటు చేయడంలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకం అని అన్నారు. రోగులకు చికిత్స చేసేందుకు ప్రతి గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె దవాఖాన కేంద్రాలు ప్రజల ఆరోగ్య క్షేమం కొరకు నిర్మించామని ప్రైవేటు ఆసుపత్రుల్లో నిరుపేదలైన వారు వైద్యం కొరకు వేల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి నెలకొందని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం కొరకు పల్లె పల్లెన ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో 450 చదరపు అడుగుల విస్తర్ణంలో సుమారు 20 లక్షల రూపాయలతో వ్యయంతో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ చేపట్టామని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణ దశలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని త్వరలోనే ప్రభుత్వ భవనాలు వినియోగం వినియోగంలో తెచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో.........

# నశా ముక్త్ భారత్: ఉన్నత లక్ష్యాల దిశగా కృషి చేయాలి

## - సూర్యాపేట జిల్లా సంక్షేమ అధికారి



సూర్యాపేట జిల్లా, నవంబర్ 18: 'నశా ముక్త్ భారత్ అభియాన్' 5వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని నేడు జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లా స్థాయిలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి (డిడబ్ల్యుఓ), జిల్లా అబ్కారి అధికారి లక్ష్మా నాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చంద్ర శేఖర్ హాజరయ్యారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహ రావు గారు మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలు కష్టాలు పడకూడదని ఎంతో నమ్మకంతో చదువుకోడానికి పంపిస్తున్నారని, కావున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. మత్తు పదార్థాల వల్ల యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల పట్ల అప్రమత్తత అవసరం: కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేయాలని కోరారు. మత్తు పదార్థాలు చాక్లెట్ల రూపంలో సహా అనేక రూపాలలో తెలియకుండానే విద్యార్థుల జీవితంలోకి వస్తున్నాయని, వాటి నుంచి చాలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మత్తు పదార్థాల వల్ల అనారోగ్య సమస్యలతో పాటు కుటుంబంలో సమస్యలు వచ్చి, చివరికి జీవితమే లేకుండా పోతుందని తెలిపారు.

జిల్లా అబ్కారి అధికారి లక్ష్మా నాయక్ గారు మాట్లాడుతూ, విద్యార్థులకు పోలీస్ శాఖ, అబ్కారి శాఖ ద్వారా డ్రగ్స్ యొక్క రకాలు, వాటి



వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు యువత డ్రగ్స్ వల్ల తమ జీవితాలను ఏ విధంగా కోల్పోతున్నది అనే అంశాలను కొన్ని కేసుల ద్వారా వివరించడం జరిగింది.

అధికారుల చేతుల మీదుగా నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థులకు 'నశా ముక్త్ భారత్ అభియాన్' టీ–షర్ట్లు, క్యాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజు, సిడిపిఓ కిరణ్మయి, వినోద్ కుమార్, సూపర్ వైజర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు, దాదాపు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగిపేటలో నాశ ముక్తు భారత్ అభియాన్ ర్యాలీ.

## మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్





నందేశం టైమ్స్ :నంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 18: జోగిపేట పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బందితో విద్యార్థి విద్యార్థినులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బసవేశ్వర విగ్రహం నుంచి హనుమాన్ టెంపుల్ వరకు శాంతియుతంగా ర్యాలీగా వస్తు మాదకద్రవ్యాలను నివారించాలి నమాజాన్ని కాపాడాలి డ్రగ్స్ ను అరికట్టాలి యువతను కాపాడాలి అనే నినాదాలతో శ్లోకం ఇస్తూ సాగినటువంటి ర్యాలీ హనుమాన్ టెంపుల్ వద్ద మానవహారాన్ని చేస్తూ మున్సిపల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులతో సమాజంలో మాదకద్రవ్యాలు తీసుకోవ డంలో యువత చాలా నాశనానికి గురవుతున్నది దాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల్లో భాగంగా నాశ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమాజాన్ని యువతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది కాబట్టి మాదకద్ర వ్యాలు అమ్మినచో మాదకద్రవ్యాలు విక్రయించినచో కనిపిస్తే అధికారులకు ఫిర్యాదు చేసినట్లయితే సమాజానికి మనమే మార్పుగా తీసుకురావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్, మెప్మ ఇన్చార్జి బిక్షపతి, ఆర్ ఐ నారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, మున్సిపల్ సిబ్బంది, ఆర్ పి రొయ్యల అనిల్ కుమార్,డ్వాక్రా గ్రూప్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భనిరోధక మాత్రల అమ్మకాల జోరు




నవంబరు18(సందేశం టైమ్స్): దేశంలో అత్యవసర గర్భనిరోధక మాత్రల (ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ పిల్స్– ఈసీపీ) అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ఏటా 35 మిలియన్ యూనిట్ల (3.5 కోట్లు) కు పైగా అమ్ముడవుతున్నట్లు మోర్డర్ ఇంటెలిజెన్స్ ఇండస్ట్రీ నివేదికలో వెల్లడించింది. ఈసీపీల వినియోగంలో ప్రపంచంలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. 2019లో మనదేశంలో వీటి అమ్మకాలు సుమారు 33.5 మిలియన్ యూనిట్లు ఉండేది. ప్రస్తుతం వీటి అమ్మకాల విలువ 264 మిలియన్ అమెరికన్ డాలర్లు (రూ.23,414,023,776) ఉంది. ఇది 2030 నాటికి 377 మిలియన్ డాలర్ల (రూ.33,435,935,468) కు చేరుతుందని అంచనా. ఈ గణాంకాలను బట్టి మహిళలు కుటుంబ నియంత్రణకు అ?ధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. 2009 నుంచి 2014 మధ్యకాలంలో ఈ మార్కెట్ 8% వృద్ధి నమోదు చేసింది. తర్వాతి దశాబ్దకాలంలో సగటున 12% చొప్పున వృద్ధి చెందుతోందని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.లెవోనార్జెస్ట్రెల్ 1.5 ఎం.జీ వంటి నిర్దిష్టమైన గర్భనిరోధక మాత్రలు ఎటువంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరం లేకుండా మెడికల్ షాపుల్లో నేరుగా అమ్ముతున్నారు. వీటి అమ్మకాలు పెరగటానికి ఇదే కారణమని చెబుతున్నారు. 2019– 2021 మధ్య కాలానికి సంబంధించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 (ఎన్ఎఫహెచ్ఎస–5) ప్రకారం.. అత్యవసర గర్భనిరోధక మాత్రలను తీసుకునే మహిళల్లో 57% మంది వాటిని మెడికల్ షాపుల నుంచి నేరుగా కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. మిగిలినవారు ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ క్లినిక్‌ల ద్వారా వాటిని పొందారు. ఈ అమ్మకాల వృద్ధి కారణంగా అన్ని రకాల గర్భనిరోధక పద్ధతుల రేటు కూడా పెరిగింది. 2015–16 ఆర్థిక సంవత్సరంలో 54 శాతం ఉన్న గర్భనిరోధక పద్ధతుల వినియోగ రేటు, 2019–21 నాటికి 67 శాతానికి పెరిగినట్లు తేలింది. సులభంగా లభించటంతో టీనేజర్లు అవాం?చిత గర్భాన్ని నిరోధించేందుకు వీటిని ఎంచుకుంటున్నారని 2021లో నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్‌సీబీఐ) అధ్యయనంలో మనదేశంలో అవాంఛిత గర్భాల రేటు 11.9 శాతం ఉన్నట్లు ఆ అధ్యయనంలో తేలింది. ఈ అవాంఛిత గర్భాల నిరోధానికి విరివిగా వాడుతుండటంతోఈసీపీల అమ్మకాలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే కుటుంబ నియంత్రణపై ప్రభుత్వాల చొరవ, అవగాహన కార్యక్రమాలు కూడా ఈ మాత్రల డిమాండ్‌ను పెంచుతున్నాయని చెబుతున్నారు. ఈసీపీల వినియోగం పెరగటంతో కండోమ్ విక్రయాలు తగ్గుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో కండోమ్ విక్రయాల్లో 41%తో అమెరికా అగ్రస్థానంలో ఉండగా, ఫ్రాన్స్ రెండో స్థానంలో ఉంది. భారత్, ఆస్ట్రేలియా, ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మనదేశంలో మొత్తం కండోమ్‌ల విక్రయాల్లో ఆన్‌లైన్ అమ్మకాల వాటా 34 శాతంగా ఉంది. మొత్తంగా చూస్తే ఐదేళ్లలో వీటి విక్రయాలు 17% వరకు తగ్గాయని నివేదికలు చెబుతున్నాయి. ఈసీపీలు ఎక్కువ కాలం వినియోగిస్తే ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. వాస్తవానికి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే వీటిని విక్రయించేలా నిబంధనలు మార్చాలనే ప్రతిపాదనలు గతంలో వచ్చాయి. కానీ, ఓవర్ ది కౌంటర్ ద్వారా లభ్యమయ్యే నిర్దిష్ట మాత్రల విషయంలో అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని కేంద్రప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.

## ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో బ్లాస్ట్ జరుగుతుంది.. గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్




(సందేశం టైమ్స్) :శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరచూ బాంబు బెదిరింపు కలకలం రేపుతోంది. బాంబు ఉన్నట్లు మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది అలర్ట్ అయి తనిఖీలు చేయడం.. ఆ తరువాత అవి ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. అయితే ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు వార్తలతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడు తాజాగా మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈరోజు (మంగళవారం) ఉదయం 10:05 గంటలకు ఎయిర్‌పోర్టులో బాంబు ఉన్నట్లుగా మెయిల్ వచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో బ్లాస్ట్ జరుగుతుందని ప్రయాణికులను వెంటనే ఖాళీ చేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్‌లో హెచ్చరించారు. కసబ్‌ను మైనర్‌గా విచారణ చేయకుండానే ఉరి తీశారని మెయిల్‌లో రాశారు. ఈరోజు ఆపరేషన్ కోసం లాజిస్టిక్స్ సిద్ధం చేయడానికి 3 నెలలు పట్టిందని మెయిల్ సారాంశం. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌లో ఉన్న ముస్లింలు, మహిళలు, పిల్లలను ఖాళీ చేయాలని కోరుతూ గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ పంపారు. దీంతో విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ఎయిర్‌పోర్టులో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మెయిల్ ఎవరు పంపారు?.. ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై కూడా విమానాశ్రయ సిబ్బంది ఆరా తీసే పనిలో ఉన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : సీఐ అబ్బయ్య



(సందేశం టైమ్స్): మాదకద్రవ్యాల నిర్మూలకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నర్మెట సీఐ అబ్బయ్య అన్నారు. మంగళవారం వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేజీబీవీ స్కూల్లో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల సొసైటీకి తీరని నష్టం కలుగుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని వాటి నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. %మండలంలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు, కొనుగోలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని మాదకద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగాలపై ఫిర్యాదుల నమోదు, డి అడిక్షన్ కేంద్రాల సేవల నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 14446 ఏర్పాటు చేశామన్నారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు ఫిర్యాదులు తెలియజేయవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ హమీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కలకలం... పొట్టు పొట్టు కొట్టుకున్న విద్యార్థులు




హైదరాబాద్, (సందేశం టైమ్స్): విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పేరిట విద్యార్థులు శృతిమించిపోతున్నారు. ఇలాంటి ఘటనలు విద్యాసంస్థల్లో తరచూగా జరుగుతునే ఉన్నాయి. విద్యార్థుల మధ్య ఉన్న చిన్న చిన్న మనస్పర్థలను కూడా అవకాశంగా తీసుకుని ర్యాగింగ్ పేరిట వేధింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల ర్యాగింగ్ పేరిట విద్యార్థులు రెచ్చిపోతున్న సంఘటనలు చాలా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ర్యాగింగ్ హింసాత్మకంగా మారుతున్నాయి. ఇటీవల పలు విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.తాజాగా శంషాబాద్ )లోని ఓ జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు.. ఫస్ట్ ఇయర్ విద్యార్థులపై ర్యాగింగ్‌కి పాల్పడ్డారు. ఈ సంఘటనతో ఇరువురి మధ్య ఘర్షణ తలెత్తింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దాడుల్లో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. హాస్టల్ విద్యార్థులపై డేస్ కాలర్ విద్యార్థులు స్థానిక గ్యాంగ్‌తో దాడికి యత్నించినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ సంఘటనతో కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే శంషాబాద్ పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. ఇరువురు విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కళాశాల యాజమాన్యంతో పోలీసులు మాట్లాడారు. సీసీ కెమెరాల్లో విద్యార్థుల ఘర్షణ వీడియోలు రికార్డు అయ్యాయి. సీసీ కెమెరాల్లో రికార్డయిన వీడియో ఫోటేజీలను గోప్యంగా ఉంచారు కాలేజీ నిర్వాహకులు.కళాశాల వార్డెన్ పిల్లలకు సిగరేట్లు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ కాలేజీకు ఏలాంటి అనుమతులు లేవని స్థానికులు చెబుతున్నారు. కళాశాలలో తరుచూ ఘర్షణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలేజీలో జరిగే వాగ్వాదాలతో తాము చాలా భయపడిపోతున్నామని స్థానికులు అంటున్నారు. గతంలో ఇదే తరహాలో ర్యాగింగ్ కారణంగా ఇద్దరు విద్యార్థులకు టీసీ ఇచ్చినట్లు సమాచారం.విద్యార్థుల మధ్య అసలు ఘర్షణ ఎందుకు వచ్చిందనే విషయంపై పోలీసులు ఆరాతీస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా చర్యలు చేపడుతామని పోలీసులు పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థులతో పాటు సంబంధిత విద్యాసంస్థలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ పోలీసులు హెచ్చరించారు. కాలేజీలో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసులు సూచించారు.

## విచారణ పేరుతో చితకబాదిన పోలీసులు



పెద్దేముల్,(సందేశం టైమ్స్): హత్యకేసు విచారణ పేరుతో పోలీసులు ఓ యువకుడిని స్టేషన్‌కు పిలిపించుకుని చితకబాదారు. తీవ్ర అస్వస్థతకు గురైన యువకుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీసస్టేషన్‌లో జరిగింది. మంబాపూర్ గ్రామానికి చెందిన ఎండీ గౌస్ రెండు నెలల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేసు విచారణ పేరుతో మృతుడు గౌస్ మేనల్లుడు ఫెరోజ్‌ను ఎస్సై వేణుకుమార్, పలువురు కానిస్టేబుళు పోలీసస్టేషన్‌కు పిలిపించి చితకబాదారు. నడవలేని స్థితిలో ఉన్న ఫెరోజ్‌ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. గౌస్‌కు ముగ్గురు కూతుళ్లు. మేనల్లుడు ఫెరోజ్‌ను పెంచి పెద్దచేసి, తన రెండో కూతురును ఇచ్చి పెళ్లి చేశాడు. ఆమె ఒక బిడ్డకు జన్మనిచ్చి రెండో కాన్పులో కన్నుమూసింది. దీంతో మూడవ కూతురును కూడా ఫెరోజ్‌కు ఇచ్చి పెళ్లి చేశాడు. ఫెరోజ్ స్థానికంగా ఓ వెల్డింగ్‌షాప్ పెట్టుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన మేనమామ తనను సొంత కొడుకులా చూసుకునేవాడని, తండ్రిలాంటి మామను ఎలా హత్యచేస్తానని అతడు బోరుమంటున్నాడు. తన మామను తనే హత్యచేసినట్లు ఒప్పుకోవాలని పోలీసులు చిత్రహింసలకు గురిచేస్తున్నారని చెప్పాడు. విషయం తెలిసి బంధువులు, స్నేహితులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన అల్లుడిని చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని బాధితుడి అత్త, మృతుడి భార్య నజీమాబేగం స్వయంగా సీఐకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన భర్త చావుకు తన అల్లుడిని బాధ్యుడిని చేస్తూ పోలీసులు బలవంతంగా ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారని, అంతే కాకుండా తన అల్లుడితో తనకు అక్రమ సంబంధం అంటగడుతున్నారని తెలిపారు. తనతో కలిసి తన కూతురు, అల్లుడు తన భర్తను హత్యచేసినట్లు ఒప్పుకోవాలని చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తన భర్త ఎలా చనిపోయారో తనకు చెప్పడం లేదని, రిపోర్టులు కూడా బయటపెట్టడం లేదని చెప్పారు. కేసును తప్పుదారి పట్టించి పోలీసులు హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సై వేణుకుమార్‌తో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలని కోరుతూ సీఐ నగేశ్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలే: హరీశ్ రావు



వరంగల్:(సందేశం టైమ్స్): కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని హరీశ్ రావు సందర్శించారు. పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. ఎల్1, ఎల్2, ఎల్3 విధానం, కపాస్ యాప్‌లో 8 నుంచి 12 శాతం తేమ ఉండాలనే నిర్ణయాలతో రైతులు రోడ్ల మీద పడే పరిస్థితి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006